క్లుప్తంగా

యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు



రాజుపాలెం: ఇటీవల కురిసిన వర్షాలకు, ఈదరు గాల్పులకు మండలంలోని పలు గ్రామాల్లో, పొలాల్లో విద్యుత్ స్తంబాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫారంలు పడిపోయాయి. దీంతో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లినట్లు ఏఈ ప్రసాద్ శనివారం తెలిపారు. పడిపోయిన, ఇరిగిపోయిన స్తంబాల స్థానాల్లో కొత్త స్తంబాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రెండు ట్రాన్స్‌ఫారంలు పూర్తిగా దెబ్బతినడంతో కొత్త ట్రాన్స్‌ఫారంలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మండలంలో రాజుపాలెం, కొత్తూరు, గణపవరం, బలిజేపల్లి, రామిరెడ్డిపేట తదితర గ్రామాల్లోని పొలాల్లో సుమారు 20 పోల్స్ పడిపోయాయి. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టామని ఏఈ తెలిపారు.

వైభవంగా పాండురంగని వార్షికోత్సవం



అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరరామంలో వేంచేసియున్న రుక్మాభాయి సమేత పాండురంగ స్వామి వారికి శనివారం రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వార్షికోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం వేకువజామున స్వామివారికి పంచసూక్తయుత పంచామృతస్నపన నిర్వహించారు. స్వామివారిని అనేక రకాల పుష్పమాలలు విశేషాలంకారం చేశారు. అనంతరం స్వామివారికి విస్వష్వేనపూజ, ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రంస్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో గాయత్రి హోమం



సత్తెనపల్లి: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల (ఇంగ్లీషు మీడియం) పునః ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం శ్రీ గాయత్రి హోమము నిర్వహించారు. రాష్ట్ర సరస్వతీ విద్యా పీఠం, విద్యాభారతి సంఘటనా కార్యదర్శి కన్నా భాస్కర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విలువలతో కూడిన విద్యతో పాటు మన సనాతన సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు నేర్పుతారన్నారు. పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ గుండ్లపల్లి శ్రీధర్, కార్యదర్శి చలువాది చినసత్యనారాయణ, ప్రబంధకారిణి కార్యదర్శి సీహెచ్.గోపికృష్ణ, విభాగ్ కార్యదర్శి అబ్బూరి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కట్టా శంకరరావు, ప్రధాన మాతాజీ మన్నవ ధనలక్ష్మి, కమిటి సభ్యులు దేవరశెట్టి రవికుమార్, చల్లా రత్తయ్య, హరికుమార్, ఆచార్యులు, మాతాజీలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలను బాలకార్మికులుగా మార్చే పద్ధతులు మానుకోవాలి

ప్యానల్ న్యాయవాది శ్రీనివాసరావు



సత్తెనపల్లి: బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లల కోసం ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా కుడా కొందరు వారి పిల్లలను బాల కార్మికులుగా మార్చుటము, బడికి పంపకుండా వారిని ఇంటికి కాపలా నిమిత్తం ఉంచే పద్ధతులు మానుకోవాలని ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ డి. నాగ వెంకట లక్ష్మి సూచనల మేరకు బాల కార్మిక వ్యవస్థ అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని 6వ వార్డులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో 6వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు, హరి మిత్రమండలి అధ్యక్షుడు సధనం హరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీఠ వేసిందన్నారు. కార్యక్రమంలో కార్మికశాఖ ఉద్యోగి శ్రీనివాస రెడ్డి, న్యాయవాది పెండ్యాల భరత్, పారా లీగల్ వాలంటీర్లు షేక్ ఖాజా, షేక్ ముబారక్, 5వ సచివాలయం అడ్మిన్ సి.హెచ్ రమేష్, మహిళా పోలీస్ లావణ్య,ఏ.ఎన్. ఎమ్ సౌజన్య వతి, ఆ వార్డుల్లో ఉన్న వలంటీర్లు పాల్గొన్నారు.

14 ఏళ్ల నిరీక్షణకు నూతన భవనం ఏర్పాటు

- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు
- కళాశాల నిర్మాణ పనులు పూర్తి
- రేపు సీఎం చేతులమీదుగా ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చొరవతో స్థలం సేకరణ



క్రోసూరులో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిచే నూతనంగా ప్రారంభం కానున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం

క్రోసూరు: 14 సంవత్సరాలుగా సొంతభవనం లేక అవస్థలు పడ్డ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఎట్టకేలకు సొంత భవనం ఏర్పడింది. ఈ నెల 12 న సీఎం జగన్ క్రోసూరు పర్యటనలో భాగంగా క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం చేయనున్నారు.

2009 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో మండలానికి ఒక కాలేజీ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి క్రోసూరు జెడ్పీపాఠశాల ప్రాంగణంలోని రేకుల షెడ్డులో తరగతులు నిర్వహించడం జరుగుతుంది. తరువాతి కాలంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ ప్రభుత్వాల పాలన కాలంలో కాలేజీకి సొంత భవనానికి నోచుకోలేదు. భవన నిర్మాణానికి నిధులు రూ.7.25 కోట్లు సిద్ధంగా ఉన్నప్పటికీ స్థలం చూపించలేకపోవడంతో భవన నిర్మాణ జరగలేదు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చొరవ చూపి తక్షణమే 4.25 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది. రూ.7.25 కోట్ల నిధులతో భవన నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ప్రిన్సిపల్ కార్యాలయం, స్టాఫ్ రూమ్, ఆఫీస్‌రూం, లాబ్స్, విద్యార్థుల తరగతి గదుల కోసం మొత్తం 26 గదులు నిర్మాణం పూర్తి చేసుకుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భవనాన్ని ప్రారంభించేందుకు ఈనెల 12న క్రోసూరు పర్యటించనున్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో రెండు కోర్సులు...

క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు కోర్సులు నిర్వహిస్తున్నారు. డిప్లొమా ఇన్ సివిల్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సులు, కోర్సుకు 60 సీట్లు చొప్పున పాలిసెట్ ద్వారా విద్యార్థులు ప్రతి ఏటా చేరుతున్నారు. మూడు సంవత్సరాల కోర్సు తరువాత నేరుగా ఇంజినీరింగ్(బీటెక్) రెండవ సంవత్సరంలో విద్యార్థులు చేరే అవకాశం ఉంది. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల కోసం బీసీ హాస్టల్ కూడా ఉంది. కాలేజీకి సొంత భవనం రానున్నండడంతో విద్యార్థుల కష్టాలు త్వరలో తీరనున్నాయి.

గతంలో ఎవరూ చేయని అభివృద్ధి చేశాం



పెదకూరపాడు నియోజకవర్గంలో గత పాలకులు ఎవరూ చేయలేనన్ని అభివృద్ధి పనులు కేవలం నాలుగేళ్లపాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిందని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాను. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమరావతి బెల్లంకొండ డబుల్ రోడ్డు, మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణాలు, హామీలను సాధించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనుమతులు మంజూరు చేయించాను, ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం నిర్మిస్తానని చెప్పిన ప్రకారం స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టడం జరిగింది.

– ఎమ్మెల్యే నంబూరు శంకరరావు.పెదకూరపాడు.

సొంత భవనం సమస్య తీరింది



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2009–10 లో క్రోసూరులో పెట్టినప్పటి నుంచి రెండు కోర్సుల్లో త్రిపుల్‌ఈ, సివిల్ డిప్లొమా కోర్సుల్లో బాగానే చేరడం జరిగింది. కాలేజీకి సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు కౌన్సిలింగ్‌లో కోరుకున్నప్పటీ చేరడం లేదు. దీంతో గత రెండు సంవత్సరాలుగా బాగా విద్యార్థుల శాతం బాగాతగ్గింది. 2023–24 విద్యాసంవత్సరానికి సొంత భవనం ఏర్పడడంతో విద్యార్థులు ఉత్సాహంగా చేరుతారు.

– బీవీరమాదేవి: ప్రిన్సిపల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, క్రోసూరు

ధ్వంసం చేసిన వారిపై చర్యలు తప్పవు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని అభయాంజనేయస్వామి విగ్రహం ముందుగల ఒంటి వాహనాన విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైన కఠినంగా శిక్షించడం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. శనివారం ఆయన ఆంజనేయస్వామి విగ్రహ పరిసరాలను పర్యవేక్షించారు. కొంతమంది స్వార్థపరులు ఇలాంటి అలజడులు సృష్టించి ప్రశాంత జీవనానికి ఆటంకం కలుగుచేస్తున్నారన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో, ఎస్ఐ కె.పాల్ రవీంద్రతో మాట్లాడారు. సీసీ ఫుటేజీలను పరిశీలించి బాధ్యులను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే సంఘ విద్రోహ శక్తులను వదిలే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, సొసైటి ప్రసిడెంట్ రామిశెట్టి రంగయ్య, సర్పంచ్ కంబాల వీరబాబు, ఆర్యవైశ్య నాయకుడు అన్నవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విధ్వంశానికి గురైన ఒంటెహహన విగ్రహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

సీఎం జగన్‌కు అభినందనలు తెలిపిన కాంట్రాక్ట్ ఉద్యోగులు

క్రోసూరు: గత కొన్ని సంత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుచున్న ఉద్యోగులకు క్రమబద్ధీకరించుటకు అంగీకరించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి అభినందనలు తెలుపుతూ పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు నంబూరు శంకరరావును కలిసి పుష్పగుచ్ఛం అందచేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగానికి బధ్రత కల్పించినందుకు జీవితాంతం రుణపడి ఉంటామని , సీఎం జగన్‌కు మరీమరీ ధన్యవాదములు తెలుపుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు అభినందనలు తెలుపుకుంటున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

వృద్ధ దంపతులకు నిత్యావసర సరుకుల పంపిణీ

సత్తెనపల్లి: వయసు పైబడి అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ ఆదరించే వారు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధ దంపతులకు నరసరావుపేటకు చెందిన ఆర్య వైశ్య నాయకులు అత్తులూరి సుబ్బారావు చేయూతను అందించేందుకు ముందుకు వచ్చాడు. పట్టణానికి చెందిన పసుమర్తి మోహన్ రావు, భార్య శేషమ్మలకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ఇటీవల మృతి చెందగా కుమార్తెకు వివాహం జరిగింది. దీంతో వృద్ధ దంపతులు ఒంటరై చేసుకునే ఓపిక లేక జీవనం భారంగా మారింది. ఇది సామాజిక మాధ్య మాల ద్వారా తెలుసుకున్న అత్తులూరి సుబ్బారావు ఏడాదికి సరిపడా అవసర మైన నిత్యావసర సరుకులను రూ.25 వేలు వెచ్చించి శనివారం పంపిణీ చేశాడు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ, చక్కా రవి, మాచర్ల సత్యనారాయణ, పెరుమాళ్ల సుధాకర్ ఉన్నారు.

ఘనంగా గోపయ్య తిరుపతమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ట

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణీట్రస్టు ద్వారా నిర్మించే నూతన దేవాలయాల నిర్మాణంలో బాగంగా మండల పరిదిలోని అత్తలూరులో నిర్మించిన తిరుపతమ్మ దేవాలయంలో గోపయ్య తిరుపతమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ట శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమల తిరు పతి దేవస్థానం, సమరసతసేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరి విష్ణు మాట్లాడుతూ టీటీడీ ద్వారా తొలివిడత హరిజన, గిరిజన, మత్స్యకార కాలనీల్లో 502 దేవాలయాలు నిర్మించి ప్రతిష్ట కార్య క్రమాలు నిర్వహించామన్నారు. అలాగే రెండవ వి డత 320 దేవాలయాలు నిర్మాణః చేస్తున్నామన్నా రు. అలాగే ప్రతి దేవాలయం వద్ద బాలవికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అలాగే వారం వారం భజనాకార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతినెలలో పౌర్ణమి నాడు సామూహిక హరతి, నెలకోకసారి నగర సంకీర్తన నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. హిందూ సంస్కృతిని సంప్రదాయాలను ప్రచారం చేయడానికి టీటీడీ సమరసత సేవా ఫౌండేషన్ నిరంతర కృషి చేస్తుందన్నారు. తొలుత రూ.10 లక్షలరూపాయ ల నిధులతో నిర్మించిన దేవాలయంలో తిరుపతమ్మ తల్లి విగ్రహాం ప్రతిష్టానంతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లాకన్వీనర్ విజయభాస్కర్,, జిల్లా దేవాలయాల ఇన్‌చార్జి కోమటి సాంబశివరావు, సంస్థ స్థానిక ప్రతినిధి కోయ సురేష్ తదితరులు పాల్గొన్నారు. అత్తలూరు తదితర గ్రామాల ప్రజలు భారీగా నూతనంగా ప్రతిష్టించబడిన తిరుపతమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అత్తలూరులో తిరుపతమ్మ తల్లి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సమసరసత సేవాఫౌండేషన్ ప్రతినిధులు



నూతనంగా ప్రతిష్ఠించబడిన తిరుపతమ్మ అమ్మవారు

కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు

నకరికల్లు: సీసీఆర్‌సి కార్డులు పొందిన కౌలురైతులకు మాత్రమే పంట నష్టపరిహారం తదితర ప్రభుత్వ సాయం అందుతుందని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు శనివారం తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల వీఆర్వోలు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. కౌలుకు సాగుచేస్తున్న భూమి పత్రాలు, భూమి సొందదారుని ఆధార్‌కార్డు, కౌలురైతు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోలు, ఫోన్‌నంబర్ పొందుపరుస్తూ దరఖాస్తు చేయాలన్నారు. 11నెలల కాలపరిమితితో కౌలురైతు గుర్తింపు కార్డు మంజూరు చేస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు 1500 పోలీసు సిబ్బందితో బ్రీతింగ్

క్రోసూరు: సోమవారం సీఎం జగన్‌మోహన్ రెడ్డి క్రోసూరుకు రానున్న సందర్భంగా ఆదివారం ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో 1500 మందితో పోలీసు సిబ్బందికి బ్రీతింగ్ కార్యక్రమం ఉంటుందని ఎస్ఐ మహబూబ్ సుభాని తెలిపారు. అదేవిధంగా సీఎం రాక పట్ల పటిష్ట బందోబస్తు చేసేందుకు పోలీసు సిబ్బందికి ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తగుసూచనలు చేస్తారని తెలిపారు. పోలీసుల పేరేడ్ ఉంటుందని తెలిపారు.

విద్యార్థులకు వేసవి శిక్షణ క్రీడలు ప్రారంభం

అచ్చంపేట: జిల్లాశాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు గ్రౌండ్ శనివారం వేసవి శిక్షణ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, ఖోఖో, ఆడపిల్లలకు ఖోఖో వంటి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బి.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో ఉత్సాహం చూపాలన్నారు. క్రీడలతో మానశిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు పంపిణీ చేస్తామని చెప్పారు.

ఇరువురు ప్రధానోపాధ్యాయులు బదిలీ

ముప్పాళ్ళ: మండలంలోని ముప్పాళ్ళ, నార్నెపాడు గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీ అయ్యారు. ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పాలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న బి.నాగేంద్రమ్మ, నార్నెపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు గుడిపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రమేష్ బదిలీపై రానున్నారు. ఆ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

వైభవంగా నూతన దేవాలయాల ప్రతిష్ట



శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెం గ్రామంలో నూతన దేవాలయాలు విజయ గణపతి, మహాశీతలి, బొడ్రాయి, గమిడిశీతలి, పోలేరమ్మ తల్లి, పోతురాజు, వీరబ్రహ్మంద్రస్వాముల, సీలంపాటి అమ్మవారి దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం ఉదయం 7.35 నిమిషాలకు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివార్లను దర్శించుకున్న వారిలో సర్పంచ్ తిరివిధి శివకుమారి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు బొల్లా గిరిబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వైస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు, తిరివిధి రమణారావు, శ్రీనివాసరావు, చినకంచర్ల గ్రామసర్పంచ్ పురేటి నాగేశ్వరరావు, మండల కోఆర్డినేటరు పాపసాని సురేష్, గ్రామస్తులు పాల్గొన్నగా భారీ అన్నదానం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



తాళ్లచెరువులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మండలంలోని తాళ్లచెరువు, అచ్చంపేట గ్రామాల్లో పర్యటించి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈనెల 12న ఉదయం 9 గంటల కల్లా సీఎం జగన్ క్రోసూరులోని మోడల్ స్కూలువద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకుంటారని చెప్పారు. 8 గంటల కల్లా వచ్చి కేటాయించిన సీట్లలో కూర్చోవాలన్నారు. అన్ని గ్రామాల నుంచి గ్రామానికి 500 మందికి తగ్గకుండా హాజరు కావాలని చెప్పారు. 5 మండలాల నుంచి 50 వేల మంది హాజరయ్యే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీఎం సమావేశానికి హాజరయ్యే వారందరికి భోజన వసతులతోపాటు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మంచినీళ్లు, మజ్జిగ పాకెట్స్ ప్రతిఒక్కరి వద్దకు వస్తాయన్నారు. నాలుగేళ్లలో సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు వచ్చిన సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాదిపాడు వద్ద కృష్ణా నదిపై నిర్మించే వారధివల్ల భవిష్యత్‌లో ఈ ప్రాంతం పెద్ద పట్టణంగా మారుతుందన్నారు. అమరావతి నుంచి బెల్లంకొండ వరకు నిర్మించబోయే రోడ్డు మంజూరు చేయించడం ఇంతవరకు ఎవరికి సాధ్యపడలేదన్నారు. సీఎం కరుణించడంతో ఈ రెండు పనులు మనకు దక్కాయని, భవిష్యత్ కార్యాచరణపై సీఎం చెప్పే సందేశాన్ని ప్రతి ఒక్కరూ హాజరై ఆలకించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భుక్యా రజనీకృష్ణానాయక్, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య , తాళ్లచెరువు, అచ్చంపేట సర్పంచ్‌లు కిక్కురు అర్లారెడ్డి, కంబాల వీరబాబు, సొసైటి అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, ఉప సర్పంచ్ జాని తదితరులు హాజరయ్యారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేస్తున్న డీబీఆర్‌సీ నేతలు

రాజుపాలెం: బడి ఈడు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించినప్పుడే మన జీవితాల్లో వారు వెలుగులు నింపుతారని డీబీఆర్‌సీ రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. మండలంలోని బలిజేపల్లి గ్రామంలో బడి మానివేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ అధిక శాతం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులే బడి మానేస్తున్నారని, తల్లిదండ్రులు శ్రద్ధ వహించి బడికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వలస కూలీలకు వెళ్లినప్పుడు మాత్రమే ఇలా బడులు మానేస్తున్నారని అలాంటప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపుతున్న సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలను వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు డి.మనోహర్‌చిన్న మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాలు, వాటితోపాటు తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి పథకం ద్వారా రూ.15 వేలు జమ చేస్తున్నారని చెప్పారు. అందు వల్ల ఎస్సీ, ఎస్టీలకు చెందిన పిల్లలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పలకలు, బలపాలు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ రిసోర్స్ కోఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రధాన పంటకు ముందు నవధాన్య సాగుతో జీవం



రైతులకు నవధాన్య కిట్లు పంపిణీ చేస్తున్న ప్రకృతి ప్రాజెక్టు అధికారులు

రాజుపాలెం: ప్రధాన పంటలో సాగుకు ముందే నవ ధాన్యాల పంటలు సాగు చేయడంతో భూమికి కావాల్సిన పోషకాలు అధికంగా లభ్యమవుతాయని ప్రాజెక్టు యూనిట్ ఇన్‌చార్జి టి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని బలిజేపల్లిలో పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి ఆదేశాలమేరకు రైతులకు నవధాన్యాల విత్తనాలు కలిగిన బ్యాగ్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు ధాన్యం, పెసర, మినుము, అలసందలు, శనగ, చిరుధాన్య పంట రకాలైన కొర్ర, రాగి, సజ్జ, సామలు, ఊదలు, ఒరిగలు, నూనెజాతి రకాలైన మొక్కజొన్న, గోధుములతో పాటు, కూరగాయలు, ఆకుకూరలు వంటి 30 రకాల పంటలను ప్ధాన పంటకు ముందు సాగు చేయడం వలన భూమిలో జీవవైద్య పెరుతుందని తెలిపారు. మహిళా సంఘాల రైతులు 13 కిలోల నవధాన్యాల విత్తనాలను 70 కోట్లను తయారు చేసి రైతులకు అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్‌పీలు కె.సునీత, తిరుపతమ్మ, యలమందమ్మ, నాగజ్యోతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు



ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రదీప్

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా సత్తెనపల్లి మండలం లక్ష్మీపురంలో గ్రామంలో శనివారం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేమవరపు ప్రదీప్ వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 124 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో జనరల్ ఓపి 31 మంది, హైపర్ టెన్షన్ 34 మంది, డయాబెటిస్ 23 మంది, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిస్ 32 మంది, గర్భిణులు 14 మంది, బాలింతలు ఆరుగురు, ఏనీమియా ఉన్న వారు ఐదుగురు ఉన్నారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో నడవలేని వారి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు ఆరోగ్య బోధన పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ గణేష్ ఆరుద్ర, ఎంపీహెచ్‌ఎస్ (ఎఫ్) జే సంపూర్ణ దేవి, ఎంపిహెచ్‌ఏ (ఎమ్) షేక్ సుభాని, డీఈవో కె.సుధాకర్, ఆశా కార్యకర్తలు టి.లక్ష్మి తిరుపతమ్మ, జి. శివపార్వతి, డి.పార్వతి, కె. హైమావతి, ఎన్ సేరమ్మ, తదితరులు ఉన్నారు.

భాగ్యనగర్ కాలనీలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీలో శనివారం పీపీ యూనిట్ వైద్యాధికారిణి డాక్టర్ అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 97 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో జనరల్ ఓపి 16 మంది, హైపర్ టెన్షన్ 16 మంది, డయాబెటిస్ 18 మంది, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిస్ 18 మంది, గర్భిణీలు 12 మంది, బాలింతలు 11 మంది, చిన్నారులు ఆరుగురు ఉన్నారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో నడవలేని వారి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు ఆరోగ్య బోధన పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఏ.వరలక్ష్మి, ఎమ్ఎల్‌హెచ్‌పీ జి.సునీత,హెల్త్ అసిస్టెంట్ పెండెం నటరాజ్, డీఈవోజి.ఇజ్రాయిల్, ఆశ కార్యకర్తలు కె.మరియమ్మ, జి.అరుణకుమారి,ఎస్.సుబ్బాయమ్మ, తదితరులు ఉన్నారు.

రుద్రవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్

రుద్రవరం(ముప్పాళ్ళ): మండలంలోని రుద్రవరం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో వైద్యురాలు డీ. నవ్య పాల్గొని 87మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు ని ర్వహించి అవసరమైన టీకాలు అందించారు. రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందుల ను అందించారు. అనారోగ్యం బారిన పడి మంచానికే పరిమితమైన వారి ఇంటికి వెళ్లి అవసరమైన వైద్యసేవలందించారు. కార్యక్రమంలో డీఈఓ రవితేజ, సీహెచ్‌ఓ దివ్యకీర్తి, ఎమ్‌పీహెచ్‌ఎస్ రవిచంద్రబాబు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.